నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,7 డిసెంబర్ 2024 8 పేజీలు

## మృతుడు నాగా వీర్రాజు కుటుంబానికి
# రూ.5లక్షల చెక్కు అందజేసిన మంత్రి



**అగిరిపల్లి,మేజర్‌న్యూస్:** ఆగిరిపల్లి మండల పరిధి వట్టిగుడిపాడు గ్రామ నివాసి ఇటీవల కురిసిన భారీ వర్షాల వరద నీటిలో కొట్టుకుని పోయి మృతి చెందిన నాగా వీర్రాజు కుటుంబానికి శుక్రవారం రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఐదు లక్షలు రూపాయల చెక్కును మృతుడు కుటుంబసభ్యులకుఅందజేశారు. ఈ సందర్భం గా మృతుడి భార్య,కుటుంబసభ్యులు వీర్రాజు మరణాంతరం, నిరాశ్రయులైన తమ కుటుంబాన్ని ఆదుకొని, వారికి సహాయం అందడానికి ముఖ్య కారణమైన మంత్రి కొలుసు పార్థసారధికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో తాసిల్దార్ కెవి వి.ప్రసాద్,ఈదర గ్రామ సర్పంచ్ దొండ్డపాటి ఏసు పాదం, గ్రామ టిడిపి నాయకులు చింతపట్ల చక్రధరరావు, పిన్ని బోయిన చింతరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్య భద్రతకు
# ప్రభుత్వం కృషి

**- రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**

**నూజివీడు, మేజర్‌న్యూస్:** పేద ప్రజల ఆరోగ్య భద్రత మాది అని రాష్ట్ర గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు మంత్రి క్యాంప్ ఆఫీసు నందు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల ను బాధితులను అందజేశారు. 15 మంది బాధితులకు సుమారు రూ.7,38,901 లక్షల విలువచేసే చెక్కులను భాదితులకు అందజేసిన మంత్రి కొలుసు పార్థసారథి మంత్రి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు పేద ప్రజలకు పూర్తి ఆరోగ్య భద్రత మాప్రభుత్వానిదని మంత్రి అన్నారు. పేద ప్రజలు కొన్ని కొన్ని రోగాలకు ఆరోగ్య శ్రీ ఉన్నప్పటికి తెలియక ఆరోగ్య శ్రీ లేని హాస్పటల్లో వైద్యం చేసుకోవడంతో ఆర్ధికంగా నష్టపోతున్న ప్రతీ ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయనిది నుండి ఆర్ధిక సహాయం చేసి అన్ని విధాలుగా ఆదుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత మాప్రభుత్వానిదని మంత్రి అన్నారు గత 4నెలల క్రితం వైద్యం చేసుకున్న ప్రతీ ఒక్కరూ సి,ఎమ్,ఆర్,ఎఫ్,ద్వారాఆర్ధిక సహాయం పొందవచ్చు అని మంత్రి అన్నారు పేద ప్రజలు డబ్బులు లేక వైధ్యానికి దూరం అవ్వకూడదని అన్ని



రకాల రోగాలను ఆరోగ్య శ్రీలో ప్రభుత్వం పొందు పరిచామని దాన్ని ప్రతీఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి తుంగలో తొక్కిందని ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఒక్క చెక్కును కూడా పేద ప్రజలకు అందజేయలేదని ఎద్దేవజేశారు . పేద ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేరుస్తున్న ప్రభుత్వము మాది అని అన్నారు మంత్రి మాట్లాడుతూ ప్రజలు

- తరువాయి 2లో..

# నేడే 'మెగా పేరెంట్స్ - టీచర్స్ సమావేశం

**- విద్యార్థుల తల్లితండ్రులకు ప్రత్యేక ఆహ్వానం**
**- జిల్లావ్యాప్తంగా 1788 పాఠశాలల్లో నిర్వహణకు ఏర్పాట్లు**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఈనెల 7వ తేదీన జరగనున్న 'మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో' లో విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో శుక్రవారం 'మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో' ఏర్పాట్లను పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యా ప్రమాణాల స్థాయి మెరుగుపరిచి నాణ్యమైన విద్య అందించేందుకు తీసుకోవలసిన అవసరమైన చర్యలను విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు చర్చించుకోడానికి 'మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం' సరైన వేదికన్నారు. విద్యా హక్కు చట్టం, జాతీయ విద్యా విధానంలో ప్రభుత్వ పాఠశాల ద్వారా నాణ్యమైన విద్యా అందించేందుకు విద్యా ప్రమాణాల స్థాయిపెంచేందుకుకేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నోచర్యలు తీసుకుంటున్నాయని, వాటిల్లో ఈ సమావేశాలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయిని మెరుగుపరచడానికి ఎంతో దోహదపడ యన్నారు. ఏలూరు జిల్లాలో 1788 ప్రాధమిక, ఉన్నత, రెసిడెన్షియల్, గిరిజన ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, వాటన్నింటిలోనూ ఈనెల 7వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమవు



తాయన్నారు. ముందుగా విద్యార్థుల తల్లితండ్రులను, పూర్వ విద్యార్థులను,పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులను, తదితరులను సమావేశానికి స్వగతం పలుకుతారన్నారు. అనంతరం విద్యార్థుల సమగ్ర ప్రగతిపై తల్లితండ్రులతో చర్చించడం, విద్యా ప్రగతికి తీసుకోవలసిన చర్యలపై ఉపాధ్యాయులతో చర్చిండం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయుల పనితీరు, పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనలపై చర్చిస్తారన్నారు. సైబర్ నేరాలపై అవగాహన, పూర్వ విద్యార్థుల విజయగాథలు, అతిథుల ప్రసంగాలు, ఆహ్వానితులచే అభిప్రాయసేకరణ ఉంటాయన్నారు. అనంతరం అందరూ

- తరువాయి 2లో..

## డా.అంబేద్కర్ ఆశయాలను
# ఆదర్శంగా తీసుకోవాలి
**: జిల్లా కలెక్టర్**



**భీమవరం,మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సంధర్భంగా జిల్లా కలెక్టరు కార్యాలయ ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహానికి, స్థానిక అంబేద్కర్ చౌక్ నందు అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి పూలమాలలు వేసి,ఘననివాళులుఆర్పించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టరు బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని మనమంతా ముందుకు పయనించినప్పుడే ఆయనకు నిజమైన ఘన నివాళి అన్నారు. మన భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శంనీయమని,

- తరువాయి 2లో..



## బడుగు బలహీన వర్గాల
# ఆశాజ్యోతి డా.అంబేద్కర్

**- మంత్రి పార్థసారధి నివాళులు**

**నూజివీడు,మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టరు.బి.ఆర్.. అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నూజివీడులో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మంత్రికొలుసుపార్థసారథి డాబి. ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని,సమాజంలో అంటరానితనాన్ని నిర్మూలించి అణగారిన బలహీన వర్గాలకు వెలుగునిచ్చారన్నారు. బి, ఆర్, అంబేద్కర్. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, అభివృద్ధికి డా. బి. ఆర్. అంబేద్కర్ ఎంతో కృషి చేసారని కొనియాడారు.

## అంతర్జాతీయ మానవ
# హక్కుల ప్రతిభా పురస్కారం

**- మంత్రి నిమ్మల రామానాయుడు అభినందనలు**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలో గల జివిఎస్‌విఆర్ యం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో ఎల్.ఎఫ్.ఎల్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేయుచున్న భవాని ప్రసాద్ రాయపూడి ఈ నెల 10వ తేదీన జరుగు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ కార్యక్రమంలో కాకినాడ లో బొడ్డపాటి దాసు ఒరిస్సా,తెలంగాణ. కర్ణాటక చతిస్గడ్ ఆంధ్ర ప్రదేశ్. వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారికి ఈ అవార్డులు ప్రధానం చేస్తున్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మున్సిపాలిటీ నుండి రాయపూడి భవాని ప్రసాద్ ఎంపిక అయ్యారని ఈ సందర్భంగా తెలియజేశారు. పాఠశాల నందు కిచెన్ గార్డెన్, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుట. విద్యార్థుల మరుగుదొడ్లు నిర్వహణ. చక్కటి బోధన. పాఠశాల భౌతిక వనరులను

- తరువాయి 2లో..

# దేశంలోనే నెంబర్ 1 ఇనిస్టిట్యూట్‌గా నూజివీడు ఐ.ఐ.ఐ.టి తీర్చిదిద్దే బాధ్యత నాది

**– రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి**




**నూజివీడు,మేజర్ న్యూస్ :** దేశంలోనే నెంబరు 1 ఇనిస్టిట్యూట్ గా తీర్చిదిద్ది దేశానికి సాంకేతిక నైపుణ్యం కలిగిన విద్యార్థులను వేళల్లో అందించాలనే ఉద్దేశంతోనే అమెరికా నుండి పారాబోలో-9 సాఫ్ట్వేర్ సంస్థను ఇక్కడ స్థాపించామని రాష్ట్ర గృహనిర్మాణం,సమాచార పౌరసంభానాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధితెలియచేసేరు. పారాబోలా 9 కేంద్రాన్ని నూజివీడు ఐ,ఐ,ఐ, టి ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాన్ని శుక్రవారం రాష్ట్ర హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన సాంకేతిక విద్యను అందించి గ్రామీణ ప్రాంతాలనుండి అనేక మంది పేద విద్యార్థులను సాఫ్టవేరునిపుణులుగా తీర్చిదిద్దవచ్చన్నారు. నూజివీడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి వేల మంది విద్యార్థులను సాఫ్టవేరు నిపుణులుగా తీర్చిదిద్ది నూజివీడు నియోజకవర్గమును సాఫ్టవేరు హబ్ గా తీర్చిదిద్దే బాధ్యత నాది అని మంత్రి శ్రీ పార్థ సారథి అన్నారు. హైదరాబాదు,బెంగుళూరు, చెన్నయ్ తదితర నగరాలకు నైపుణ్యం కలిగిన సాఫ్టవేరు విద్యార్థులను ఈ ఇనిస్టిట్యూట్ ద్వారా అందించాలని,ఈ ఇనిస్టిట్యూట్నుపెద్ద పెద్ద నగరాలకు అనుసంధాన సంస్థగా తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. నాకున్న దేశ, విదేశాల పరిచయాలతో నూజివీడు అభివృద్ధికి ఈ సాఫ్టవేరు సంస్థను ఇక్కడ స్థాపించడం జరిగిందని అన్నారు. ఇప్పటికే ఈ ఇనిస్టిట్యూట్‌లో కొన్ని సమస్యలను తీర్చిదిద్దానని మెస్,క్యాంటీన్, శానిటేషన్, సమస్యలను ,నిర్మూలించానని త్వరలో ఒక క్రికెట్ స్టేడియం నిర్మిస్తానని,డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తానని సోలార్ విద్యుత్ తో వేడినీరుమంచినీరు అందించి విద్యార్థుల సమస్యను త్వరలో పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పారబోల-9 సంస్థ ప్రతినిధులు, యువ పారిశ్రామిక వేత్త కొలుసు నితిన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఆర్జీయూకేటీ నూజివీడు క్యాంపస్‌లో స్టార్టప్ సెంటర్‌ను స్థాపించాలనే ఉద్దేశ్యంతో 2024 అక్టోబర్‌లో యూఎస్‌ఏ ఆధారిత సంస్థ అయిన పారాబోలా9తో అవగాహన ఒప్పందం (ఎంఓ ) పై సంతకం చేసింది.

## ఘనంగా అయ్యప్ప స్వాములు వడి పూజ మహోత్సవం





**ఏలూరు,మేజర్ న్యూస్:** నగరంలోని స్థానిక పత్తేబాదులో అయ్యప్ప స్వాముల వడి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ వడి పూజలో అయ్యప్ప స్వామి భక్తులు, దుర్గాదేవి భక్తులు అయ్యప్ప స్వామికి ధూప దీప నైవేద్యములతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాముల మెట్ల మార్గం సెట్టింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కెవి బ్యూటీ పార్లర్ అధినేత దుర్గ, అయ్యప్ప స్వాములు స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు:కులు ఆచార్య ఎస్. అమరేంద్ర కుమార్ ఆదేశాల మేరకు నూజివీడు క్యాంపస్ పరిపాలన విభాగం ఈ కేంద్రాన్ని స్థాపించడానికి కావలసిన స్థలాన్ని కేటాయించి తమ మద్దతును అందించారు.

## శ్రీ వల్లి సుబ్రహ్మణ్యస్వామి గ్రామ ఉత్సవం



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని కొప్పర్రు గ్రామంలో షష్టి సందర్భంగా వల్లి సుబ్రహ్మణ్యస్వామి ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించారు. శుక్రవారం గ్రామంలోని ప్రధాన వీధులలో కోలాటం నిర్వహిస్తూ ఊరేగింపు కొనసాగించారు.

## ఆశ్రం ఆసుపత్రిలో హెల్త్కేర్ నిపుణుల భద్రత కొరకు శిక్షణా తరగతులు



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఆశ్రం మెడికల్ కాలేజి,ఆశ్రం హాస్పిటల్స్ నందు హెల్త్కేర్ నిపుణుల భద్రత కొరకు శిక్షణా తరగతులు జరిగాయి. బి.డి కంపెనీసహ కారంతో నర్సింగ్,టెక్నికల్ సిబ్బంది కొరకు భద్రమైన ఇన్ఫ్యూజన్ శిక్షణా తరగుతులు నిర్వహించడం జరిగింది. వివిధ రకాల పద్ధతులలో రోగులకు క్షేమకరమైన విధంగా ఇంజెక్షన్ ఇవ్వడం వంటి ఆధునిక మెలకువలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం ఈ నెల 3వ తేదీ నుండి 5 వరకు ఇన్ఫెక్షన్ కంట్రోల్ కమిటీ వారు ఆశ్రం హాస్పిటల్లోని స్కిల్ ల్యాబ్ నందు నిర్వహించటం జరిగింది.

ఈ శిక్షణలో సుమారు 400 మంది హాస్పిటల్ సిబ్బంది పాల్గొని వారి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవటం జరిగిందని మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ డా.చేబ్రోలు శ్రీనివాస్ తెలిపారు. ఈ శిక్షణా తరగుతులకు ఆశ్రం మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ డా. కె. శాంతయ్య, మెడికల్ కాలేజి వైస్ ప్రిన్సిపల్ డా.వేణు గోపాలరాజు, హాస్పిటల్స్ గ్రూప్ ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ యస్.రాజరాజన్, హెచ్.ఐ.సి.సి చైర్పర్సన్ డా.రవిచిత్ర కె.న్ ,ఇతర వైద్యులు,బి.డి కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరబెట్టిన ధాన్యాన్ని నచ్చిన రైసు మిల్లులకు తరలించుకోవాలి

**– జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి**



**పాలకోడేరు,మేజర్ న్యూస్:** పాలకోడేరు మండలం పాలకోడేరు గ్రామంలో శుక్రవారం ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించి జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి రైతులతో మాట్లాడారు. శృంగవృక్షం యస్వివియస్ రైసు మిల్లును జిల్లా జాయింటు కలెక్టరు తనిఖీ చేశారు. ధాన్యం తీసుకు వచ్చిన రైతులతో మాట్లాడారు. ధాన్యం తూకం తూసే మిషన్లు పరిశీలించి ఒక బస్తాను వేసి తూకం చూసారు. కొంత ధాన్యం వేసి తేమశాతాన్ని స్వయంగా పరిశీలించారు. రైసు మిల్లు రిజిస్టర్లు, కంప్యూటర్ డేటాను పరిశీలించి,కొన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని కాలయాపనలు చేయకుండా అన్లోడు చేసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటలలోపుగా వారి ఖాతాలకు సొమ్ము జమచేసే విధంగా చర్యలు తీసుకున్నామని ఎవ్వరు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.రైతులు వారి సమీప రైతు సేవా కేంద్రమును సంప్రదిస్తే ధాన్యం కొనుగోలు కేంద్రంలో పనిచేయు సిబ్బంది స్వయంగా కల్లాలు వద్దకు వచ్చి ధాన్యాన్ని పరీక్షించి కోరిన రైసు మిల్లుకు తరలించడం జరుగుతుందని తెలిపారు. అమ్మిన ధాన్యానికి రైతు అధార్ అనుసంధానిత బ్యాంకు ఖాతాలో ధాన్యం సొమ్ము జమచేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంలో రెవిన్యూ, సివిల్ సప్లైస్, వ్యవసాయ శాఖల సిబ్బంది, రైతులు, తదితరులు వున్నారు.

## పేద ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కృషి

మొదటిపేజి తరువాయి

తమపై నమ్మకం ఉంచి అందించిన విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజల ఆశలు ,ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే 5 ప్రధాన అంశాలపై చంద్రబాబునాయుడు సంతకాలు చేశారని, వాటిని పూర్తిస్థాయిలో నెరవేరుస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేసినప్పటికీ ఇచ్చిన ప్రతీ హామీని తప్పనిసరిగా నెరవేరుస్తామన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, భాజపా, నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## నేడే 'మెగా పేరెంట్స్ - టీచర్స్ సమావేశం

మొదటిపేజి తరువాయి

డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంలో సహపంక్తి భోజనం చేస్తారన్నారు. 'మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం' నకు సంబంధించి విద్యార్థులే స్వయంగా ఆహ్వాన పత్రికలూ తయారు చేసి తల్లితండ్రులకు అందజేస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమాలు నిర్వహణలో ఎటువంటి రాజకీయ ప్రమేయం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వం నిర్దేశించిన బ్యాక్ డ్రాప్ లు మాత్రమే వినియోగించాలన్నారు. జిల్లా విద్యా శాఖాధికారి వెంకట లక్ష్మమ్మ, ప్రభృతులు పాల్గొన్నారు.

## డా.అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

మొదటిపేజి తరువాయి

శక్తివంతమైన భారతదేశంగా తీర్చిదిద్దిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. బడుగు, బలహీనర్గాలకు సమాన అవకాశాలు కల్పించిన గొప్పనాయకుడని అన్నారు. మహిళలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందినట్లని భావించిన ఆదర్శమూర్తి అన్నారు. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను యువతరానికి తెలియజేసి, ఆయన స్ఫూర్తితో మనమంతా ముందుకు పయనించాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ బి.శివనారాయణ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభారాణి, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా.డి.మహేశ్వర రావు, డిపిఆర్ఓ టి. నాగేశ్వరరావు, అడిషనల్ డిఎంహెచ్ఓ డా.బి.భాను నాయక్, జిల్లా అగ్నిమాపక దళ అధికారి బి.శ్రీనివాస రావు, పురపాలక సంఘం కమీషనరు కె.రామచంద్రా రెడ్డి, తహశీల్దారు రావి రాంబాబు, జిల్లా కలెక్టరేటు వివిధ శాఖల సిబ్బంది, శ్రీవిజ్ఞాన వేదిక కన్వీనరు చెరుకువాడ రంగసాయి,యస్సి నాయకులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల ప్రతిభా పురస్కారం

మొదటిపేజి తరువాయి

పెంపొందించుటలో ప్రజల భాగస్వామం. నిధులు సేకరణ, విద్యా సామాగ్రి సేకరణకు దాతలును ప్రోత్సహించుట. ఉపాధ్యాయ వృత్తితో పాటు అనేక సామాజిక సేవలను గుర్తించి. వీరు పని చేసే ప్రతి పాఠశాల ప్రైవేటు పాఠశాలల దీటుగా తయారుచేసి అందరూ మన్ననలు పొందారు. అలాగే కరోనా కాలంలో అనేక సామాజిక సేవ చేస్తూ దాతలను ప్రోత్సహించి నిత్యవసర సరుకులు అందించారని. వీటిని అన్నిటినీ పరిశీలించి అంతర్జాతీయ మానవ హక్కుల ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేశామని బొడ్డపాటి దాస్ తెలిపారు.

ఈ సందర్భంగా జలవనరుల శాఖ మాత్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు. స్కూల్ అభివృద్ధి ప్రదాతలు పీఎండివి ప్రసాద్. నడపను జగపతి. కామిశెట్టి అయ్యప్ప నాయుడు. రోటరీ క్లబ్ . లైన్స్ క్లబ్ మానవతా సేవా సంస్థ ఇతర స్వచ్ఛంద సంస్థలు ,ఫ్యాప్టో నాయకులు సాయి శ్రీనివాస్. గుత్తుల శ్రీనివాస్.ఎంఈఓ వీరస్వామి. శర్మ , ఉపాధ్యాయులు . పేరెంట్స్ తదితరులు అభినందనలు తెలిపారు,

# అంటరానితానం, వివక్షతపై పోరాడిన యోధుడు అంబేద్కర్

## – సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య



**ఏలూరు,మేజర్ న్యూస్:** సిపిఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ అధ్యక్షతన ఆర్‌ఆర్ పేట స్ఫూర్తి భవన్ నందు జరిగినది. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించి, జోహార్ బి.ఆర్ అంబేద్కర్...సాధిస్తాం అంబేద్కర్ ఆశయాలను అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ భారతదేశంలోని అంటరానితనం అస్పృశ్యత వివక్షతలపై పోరాడి సమాజంలోని మనుషుల మధ్య అంతరాలను తగ్గించడానికి రాజ్యాంగం ద్వారా కృషిచేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. నేడు దేశంలో బిజెపి పాలన ఆర్ఎస్ఎస్ కనుసనల్లో జరుగుతుందని ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొడుతూ అంతరాలను పెంచుతుందని విమర్శించారు. రాష్ట్ర సమితి సభ్యులు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశాన్ని ముందుకు నడిపించడానికి విభిన్న కులాల,మతాల అభివృద్ధికి రాజ్యాంగాన్ని రూపొందించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొండేటి బేబి,సిపిఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, ఏఐటీయూసీ నాయకులు కే కృష్ణమాచార్యులు, ఏరియా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా, మావూరి విజయ, బళ్ల కనకదుర్గారావు తెర్లాపు శ్రీను, నాగం అచ్యుత్, ఉప్పులూరి లక్ష్మి, భవాని, గొర్లి స్వాతి శుబ్బార్ ఖాన్ శాయన అభిలాష్ కుమార్, ఆలూరి రమేష్, తురక బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రత్న అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు



**మండవల్లి,మేజర్ న్యూస్:** కుల,మత రహిత ఆధునిక భారతదేశం కోసం ప్రపంచ మేంధావి, రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కఅసోసియేషన్ మండవల్లి అధ్యక్షుడు కె.శాంతరాజు,గౌరవ అధ్యక్షుడు ఎల్.ఎస్ భాస్కరరావు, పి.అభిష, గాంధీ,మెండా సురేష్ బాబులు అన్నారు.మండల కేంద్రమైన మండవల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసోసియేషన్ మండవల్లి వారి ఆధ్వర్యంలో శుక్రవారం భీమ్ రావు రాంజీ అంబేద్కర్ 68వ.వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి, వారి సతీమణి అమ్మరమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రధాన సెంటర్ నుండి స్టేషన్ రోడ్డు సెంటర్ వరకు" బైక్ ర్యాలీ" నిర్వహించి జై భీమ్ నినాదాలు చేశారు

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ,అంబేద్కర్ వర్ధంతిని లౌకికత్వ పరిరక్షణ దినంగా దేశవ్యాప్తంగా జరుపుకుంటారన్నారని, అంబేద్కర్ భారతదేశం కోసం,బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలను గుర్తు చేసుకుని కొనియాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అనుసరించటం ద్వారానే సమమాజ నిర్మాణం ఏర్పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి కొండపల్లి రవి వరప్రసాద్, మెండా తంబి,రాజేష్,గాలి నాగయ్య,కారి ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## బోఫ్ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్‌కు నివాళులు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏలూరులో బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతిని జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు.కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గుబ్బల నాగేశ్వరరావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను సాధించడమే నిజమైననివాళులని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బోఫ్ నాయకులు గుదే రాంబాబు ,రిటైర్డ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గరికిముక్కు వెంకటేశ్వరరావు, బహుజన యువ నాయకులు పాము రవీంద్రనాథ్, తదితరులు పాల్గొని , బాబా సాహెబ్ సిద్దాంతం , భావజాలంల గురించి ప్రసంగించారు.

# నెలాఖరు నాటికి గృహ నిర్మాణాలు నూరు శాతం పూర్తి చేయాలి




**భీమవరం,మేజర్ న్యూస్ :** పేదలైన నిర్మాణాల లక్ష్యాన్ని డిసెంబర్ నెలాఖరు నాటికి ఎట్టి పరిస్థితుల్లో నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేదల ఇళ్ల నిర్మాణాలపై జిల్లాలోని అన్ని మండలాల హౌసింగ్ డిఈలు, ఎఈలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన 3,159 నిర్మాణాల లక్ష్యంలో 1,737 మాత్రమే పూర్తి చేయడం జరిగిందని, ఇంకా పూర్తి చేయవలసిన 1,422 ఇళ్ల నిర్మాణాలను డిసెంబర్ నెలాఖరు నాటికి ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా లక్ష్యం, సాధన పై సమీక్షించి లక్ష్యసాధనలో వెనకబడిన మండలాల అధికారులను గట్టిగా మందలించారు.

హౌసింగ్ డిఇలు, ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు నిరంతరం క్షేత్ర స్థాయిలో ఉండి లబ్ధిదారులను ప్రోత్సహించి గృహ నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. వివిధ పనుల నిమిత్తం ఉదయమే బయటకు వెళ్లే మహిళల లబ్ధిదారులు ఉంటారని, వారు బయటకు వెళ్లే సమయానికి కంటే ముందేగానే వెళ్లి వారికి అవగాహన కల్పించడంతో పాటు, నిర్మాణాలకు సహకారం అందించాలని సూచించారు. భీమవరం అర్బన్‌లో 193 ఇళ్ల లక్ష్యానికి గాను కేవలం 31 ఇళ్లను మాత్రమే పూర్తి చేయడంపై సంబంధిత ఏఈ పై అసహనం వ్యక్తం చేశారు. స్లాబ్ పూర్తి అయ్యి ప్లాస్టింగ్ పని మిగిలి ఉన్న గృహాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రానున్న పది రోజుల్లో 90 శాతాన్ని, నెలాఖరు నాటికి నూరు శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య ఉన్నారు.

# పలు ప్రాంతాలలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు



**భీమడోలు,మేజర్ న్యూస్ :** మండలంలోని పలు ప్రాంతాలలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. దీనిలో భాగంగా భీమడోలు గ్రామపంచాయతీ పరిధిలోని అర్జా వారి గూడెం ఆవాస ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి స్వచ్ఛంద సంస్థ చైతన్య యువజన సంఘం అధ్యక్షులు డాక్టర్ పి. మాన్ సింగ్, వైసిపి నాయకులు రామకుర్తి నాగేశ్వరరావు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు కిరణ్ పూలమాలలు వేసి సత్కరించారు. నివాళులు సమర్పించారు.

## సిపిఎం మహా సభల గోడ పత్రికల ఆవిష్కరణ



**భీమడోలు,మేజర్ న్యూస్ :** సిపిఎం పార్టీ ఏలూరు జిల్లా 26వ మహాసభలు ఈనెల 13 ,14 ,15వ తేదీలలో జరగనున్నాయని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.లింగరాజు తెలిపారు. ఈ మేరకు భీమడోలు పార్టీ కార్యాలయంలో మహాసభల గోడపత్రికలను ఆయన ఇతర ప్రముఖులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మహాసభలకు భీమడోలు, ద్వారకా తిరుమల మండలాల ఆర్గనైజర్ గా వ్యవహరించే నాయకులు కట్టా భాస్కరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లింగరాజు మాట్లాడుతూ, 13వ తేదీన మహాసభ, 14, 15 తేదీల్లో జిల్లా నుంచి ఎంపిక చేసిన 200 మంది ప్రతినిధులతో వివిధ అంశాలపై చర్చలు ఉంటాయని తెలిపారు. ఆ తరువాత కార్యక్రమ లక్ష్యాలు , విధి విధానాలు గురించి వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పోలుకొండ నాగరాజు, ఎం. వీరరాజు పాల్గొన్నారు.

## భారత దేశానికి దశ దిశ దిక్సూచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఎస్సీ ఎస్టీ బహుజన రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ కార్యాలయం నందు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమంనకు అధ్యక్షులు ఎం.అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగినది. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పలువురు నాయకులు పులమాలవేసి నివాళులర్పించారు. అజయ్ బాబు మాట్లాడుతూ "భారతదేశానికి దశ దిశ దిక్సూచి బాబాసాహెబ్ అంబేద్కర్. ఆయనను దేశమంతా సింబల్ ఆఫ్ నాలెడ్జ్ అని కొనియాడుతూ భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వంగా కొనసాగుతుందంటే అది భారత రాజ్యాంగం అని దీనిని అందించిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. జె అండ్ జె కరుణోదయ మానసిక విభిన్న ప్రతిభావంతుల పాఠశాల చైర్మన్ కలతోటి డోమినిక్ మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడు అని జాతి సంపద,జాతి నేత అని అన్నారు.కళాకారులు సోమ్లనాయక్ ఈనాటి యువత కొరకు రచించి పాడినారు.ఈ కార్యక్రమంలో అశోక్ కుమార్ మదర్ తెరిసా బిల్డింగ్ అసోసియేషన్ మాధవ రావు, వినుకొండ రామయ్య, బుద్ధుల వేణు, బిటిఏ టీచర్ అసోసియేషన్ గౌర అధ్యక్షులు శ్రీనివాసు, రిటైర్ లెక్చరర్ సుబ్బారావు, గుజ్జుల నాగేంద్ర, వై శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన షష్టి మహోత్సవాలు





**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** ముదినేపల్లి మండలం సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లో వేంచేసి యున్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి మహోత్సవాలు స్వామివారిని పెండ్లి కుమారుడు చేయుటతో ప్రారంభమయ్యాయి. ఈ షష్టి ఉత్సవాలు ఈనెల 18 వరకు కొనసాగనున్నాయి. ఈ తెల్లవారుజామున ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్,ప్రముఖులు శ్రీస్వామివారి పుట్టలో పాలు పోయడంతో ప్రారంభం కానున్నాయి ఈ ఉత్సవాల్లో 6న శ్రీస్వామి వారిని అమ్మవార్లను పెండ్లి కుమారుడు ,కుమార్తెను చేయుట, విగ్నేశ్వరపూజ, పుణ్యా హవాచన, పంచగవ్య ప్రాసన, అంకురారోపణ, అగ్నిప్రతిష్టాపన,ద్వజా రోహణ, నిత్యోపాసన,బలిహరణ. 7న శ్రీస్వామివారి దివ్యకళ్యాణ మహోత్సవము. 9న కళ్యాణ రథయాత్ర. 10న పుష్కరిణిలో శ్రీస్వామి వార్ల తెప్పోత్సవము. 11న శ్రీస్వామివారికి ,మహాన్యస పూర్వక ఏకాదశి మహా రుద్రాభిషేకము , సహస్ర లింగార్చన, లక్షబిల్వార్చన , సాయంత్రం సహస్త్ర దీపాలంకరణ. 12న అష్టోత్తర శతకలశార్చన అభిషేకము. 13న సుబ్రహ్మణ్య హవనం. 15న ద్వజావరోహణ,ద్వాదశప్రదక్షణలు, శ్రీస్వామి వార్ల పుష్ప య్యాలంకృత పర్యంకసేవ. 18న అన్నదాన మహా యజ్ఞ అన్నసమారాధన. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పారిశుద్ధ్యం , వైద్యం , క్యూ లైన్ల బారికెట్లు ఏర్పాటు చేసి శ్రీస్వామివారి దర్శనం శీఘ్రముగా జరగడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయసహాయ కమిషనర్ రుద్రరాజు గంగా శ్రీదేవి తెలిపారు. ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులుగా బొంగు రవికుమార్ , వెనిగళ్ళ సురేష్ , నీలం శివరమేష్ , పరసా కృష్ణ , బురుబోయిన సోవమ్మ , కొట్టి సుబ్బలక్ష్మి , దగాని నాగలక్ష్మి , బెజవాడ నాగ వెంకటరాధాకృష్ణ , పరసా రమేష్‌లను దేవాదాయ శాఖ నియమించినట్లు రుద్రరాజు గంగాశ్రీదేవి తెలిపారు.

# అంబేద్కర్ ఆశయాలను అనుసరిద్దాం





**– కమ్యూనిటీ భవన నిర్మాణానికి 180 గజాలు : ఎమ్మెల్యే బడేటి చంటి**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుసరించాలని శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పిలుపునిచ్చారు. శుక్రవారం నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ,సంఘం గౌరవాధ్యక్షులు జాలా బాలాజీ పర్యవేక్షణలో స్థానిక నవాబ్ పేట వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే బడేటి చంటి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ సామాజిక వ్యవస్థ ఆధారంగా నిరుపమాన అధ్యయనంతో జాతీయ ఉద్యమంలో ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ ఆలోచనలు ఉన్నతమైనవి అన్నారు. మానవ,అంతరాలు లేని కోసం,దోపిడీ పీడనలు లేని వ్యవస్థ నిర్మాణం ఆయన చేసిన కృషి మరువలేనిది అన్నారు. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలు,సమాజ హితమైనవి అన్నారు. ఈ సందర్భంగా దశాబ్దాల కాలంగా అన్యాక్రాంతమైన ప్రభుత్వ స్థలం 180 గజాలను అశేష అంబేద్కర్ అభిమానులు, నాయకుల హర్షద్వానాల మధ్య అంబేద్కర్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, కో ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, జాలా సుమతీ బాలాజీ,స్థానిక కార్పొరేటర్ బొద్దాని అఖిలప్రియ, టిడిపి మూడవ డివిజన్ అధ్యక్షులు చనపతి వెంకటరమణ,రుప్పా రాంబాబు,దాలి త్రిమూర్తులు, శంకర్రావు,యు. రూపేష్,ఎస్.కె. మున్ని,వీరా బత్తిన అనిత, యేసు,జ్వాల అనురాధ,టి మణి,తేలు వెంకట సాయి, నాని,వీరా బత్తిన రాజేష్, ప్రకాష్ యూత్, టిడిపి నాయకులు,దళిత నాయకులు పాల్గొని నివాళు లర్పించారు.

# అణగారిన వర్గాల సాధికారతకు కృషి చేస్తున్న ప్రధాని మోడీ

**– జిల్లా బిజెపి కార్యాలయంలో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి**





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** అంబేద్కర్ ఆశయ సాధన దిశగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్యచరణ రూపొందించుకొని దేశంలోని అణగారిన వర్గాల సాధికారతకు విశేష కృషి చేస్తోంది అని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. ఏలూరు లోని జిల్లా బిజెపి కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి గారపాటి చౌదరి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గారపాటి చౌదరి మాట్లాడుతూ ప్రధాని మోడీ బాబాసాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ జీవితానికి సంబంధించిన విశేషాలు భావితరాలకు తెలియాలనే ఉద్దేశంతో పంచ తీర్థ పేరుతో ఆయన జన్మస్థలం మోవ్, శిక్షా-భూమి లండన్, దీక్ష-భూమి నాగ్‌పూర్, మహాపరినిర్వాన్-భూమి ఢిల్లీ మరియు చైత్య భూమి ముంబై లలో ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తోంది అని అన్నారు. కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు డా బి. ఆర్. అంబేద్కర్ అని చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నడపన ధాన భాస్కర్,బిజెపి ఏలూరు నియోజవర్గ ఇంచార్జ్ గాది రాంబాబు, నాగం శివ, మద్దిశాస్త్రి, రామకృష్ణ, బర్మా లక్ష్మణరావు, జ్యోతి కుమార్, ఇలపకుర్తి కుసుమ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా స్నేహపూర్వక గ్రామాలే ధ్యేయంగా పనిచేయాలి

**– జిల్లా పంచాయతీ అధికారి కె.అనురాధ**




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పేదరికం లేని మెరుగైన జీవనోపాదులు గల గ్రామాలుగాను మహిళా స్నేహపూర్వక గ్రామాలు సాధికారత దిశగా అన్ని ప్రభుత్వ శాఖలు పని చెయ్యాలని జిల్లా పంచాయతీ అధికారిణి కే.అనురాధ కోరారు. ఏలూరులోని డిపిఆర్సీ నందు రోజులుగా జరుగుచున్న సుస్థిరఅభివృద్ధి లక్ష్యాలపై శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ మహిళల జీవితం,వృత్తికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నప్పుడే నిజమైన మహిళా సాధికారత అని అన్నారు. ప్రతి గ్రామంలో మహిళలకు స్నేహ పూర్వకమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. ఎపిఎస్ఐఆర్‌డి జాయింట్ డైరెక్టర్ జి.రమణ గారు మాట్లాడుతూ స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ఆవశ్యకతను ప్రతీ ఒక్కరూ గుర్తించాలని అందుకు అనుగుణంగా పనిచేయాలని అన్నారు. సామాజిక,ఆర్థిక, పర్యావరణ అభివృద్ధిని సాధించుటయే సుస్థిరాభివృద్ధి అని అన్నారు. కార్యక్రమంలో 17 మండలాల నుండి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. రిసోర్స్ పర్సన్లు ఎం.చక్రపాణి రావు, ఇసిటి ఫాకల్టీ జి.డి శ్రీనివాసరావు, ఇ.అనిత, టి.నాగేశ్వరరావు,రోజ్ మేరి, కిషోర్,మొహిద్దీన్ ,కె.కె.విశ్వనాద్ ,పాండురంగారావు తదితరులు తరగతులు బోధించారు. జిల్లా ట్రైనింగ్ మేనేజర్ జి.ప్రసంగిరాజుడిపిఆర్ఎస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: స్థానిక స్టేట్ బ్యాంకు కూడలి వద్ద జై భీమ్ సేవా సంఘ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ బీసీ బహుజన సంక్షేమ సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ తాడేపల్లి రమేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకుని ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించడం ఎంతో శుభసూచకమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కొండ రమేష్, ఉర్ల శీను, లక్ష్మణరావు, పొంగులేటి నాగేశ్వరరావు, అందుగుల రాములు, పెనుమాల శ్రీను, పూర్ణ, ఏసు, డాక్టర్ సునీల్ బాబు, అందుగుల వీర్రాజు, జై భీమ్ సేవా సంఘం నాయకులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు ఘన నివాళులు



**కైకలూరు,మేజర్ న్యూస్,** భారతదేశ మొదటి న్యాయ శాఖ మంత్రి రాజ్యాంగ నిర్మాత దళిత బలహీన వర్గాల వికాసానికి, పాటుపడిన మహానేత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి గ్రామ గ్రామాల ఘన నివాళులు అర్పించినారు. కైకలూరు మండలం గోనెపాడు గ్రామంలో బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ గ్రామ సర్పంచ్, మరియు గ్రామ పెద్దలు అంబేద్కర్ యువసేన యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రూరల్ ఎస్సై రాంబాబు యువతకు అంబేద్కర్ స్ఫూర్తిని వివరించి ఘన నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ అమర్ దిలీప్, శ్యాంబాబు, సాయికుమార్, సర్పంచ్ బి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గుండుగొలను వంతెన నిర్మాణానికి రైతుల అభ్యంతరం

**– తాత్కాలికంగా నిలిచిపోయిన పనులు – ఆందోళనలో గ్రామస్తులు**



**భీమడోలు ,మేజర్ న్యూస్ :** పిల్లికి చెలగాటం – ఎలుకకు ప్రాణ సంకటం అన్న చందంగా భీమడోలు మండలం, గుండుగొలను వంతెన నిర్మాణం తయారయింది. పూర్తి వివరాల ప్రకారం 120 సంవత్సరాల చరిత్ర కలిగిన బ్రిటిష్ ప్రభుత్వం నిర్మించిన గుండుగొలను వంతెన గత రెండేళ్ల క్రితం కూలిపోయింది. తదుపరి గత ప్రభుత్వం ఊరిలోకి రాకపోకలు సాగించే విధంగా తాత్కాలిక వంతెన యుద్ధ ప్రాతిపదికన నిర్మించి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టారు. అయితే గడచిన రెండేళ్లుగా కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం చేయటంతో గుండుగొలను గ్రామ ప్రజలతోపాటు సుమారు 15 గ్రామాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారు. దీంతో పాటు ఊరిలోకి వెళ్ళాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రాంగ్ రూట్ లో వెళ్ళాల్సిన పరిస్థితి. ఈకోవలో ఇప్పటి వరకు ప్రమాదాలు జరిగి ఇప్పటి వరకు ముగ్గురు చనిపోగా శుక్రవారం ఉదయం జరిగిన భార్యా భర్తల ప్రమాదం వరకు సుమారు 18 మంది తీవ్రంగా గాయపడ్డారు.

ఈ నేపథ్యంలో వంతెన నిర్మాణం చేపట్టాలని టి.సుమన్ బాబు,గుండుగొలను వంతెన సాధన కమిటీ కన్వీనర్ ఆధ్వర్యంలో పలుమార్లు అధికారులకు విన్నవించటం, ప్రజాప్రతినిధులకు విన్నవించటం, పలు రకాలుగా ఆందోళనలు, పోరాటాలు నిర్వహించారు. దీంతో వంతెన నిర్మాణం పునఃప్రారంభించారు. ఇంత వరకు బాగానే ఉన్నా ఇప్పుడు అసలైన సమస్య ఉత్పన్నం అయ్యింది. గోదావరి కాలువ కింద సుమారు 35 నుంచి 40 వేల ఎకరాల ఆయకట్టు రైతులు శుక్రవారం గుండుగొలను వంతెన నిర్మాణానికి అభ్యంతరం వ్యక్తం చేసారు. ప్రస్తుతం నారుమడులు పోసామని, కాలువలో నీటి ప్రవాహం సరిగా లేకపోతే నారుమడులు ఎండిపోతాయని, దాళ్వా పంటకు దుక్కు దున్నాలన్నా, పంట పండించాలన్నా సకాలంలో నీళ్లు లేకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని, మరో నాలుగు నెలలు ఆగి మీరు వంతెన నిర్మాణం చేసుకోవాలని సుమారు 14 గ్రామాల ఆయకట్టు రైతులు గుండుగొలను వంతెన నిర్మాణం వద్దకు వచ్చి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వారి ఆందోళన మేరకు ఇరిగేషన్ ఎస్సీ చిలకపాటి దేవ ప్రకాష్,ఇరిగేషన్ ఇఇ నాగార్జున, డిఇ, ఏఇ లు హుటాహుటిన గుండుగొలను వంతెన వద్దకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. రైతుల సమస్యలు, గ్రామస్తులు సమస్యలు క్షుణ్ణంగా తెలుసుకుని ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లి ప్రత్యామ్నాయ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి సందర్భంగా బందోబస్తు చర్యలు

**ముదినేపల్లి, మేజర్ న్యూస్:** ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ ఆదేశాలపై ముదినేపల్లి మండలం సింగరాజు పాలెంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో 7వ తేది సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి నేపథ్యంలో కైకలూరు రూరల్ సర్కిల్ పరిధిలో ఉన్న సిబ్బందితో పటిష్టమైనటువంటి బందోబస్తును ఏర్పాటు చేసిన కైకలూరు రూరల్ ఇన్స్పెక్టర్ వి. రవి కుమార్. ఈ సందర్భంగా కైకలూరు రూరల్ ఇన్స్పెక్టర్, సిబ్బందితో మాట్లాడుతూ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా బందోబస్తు నిర్వహించాలని వివరించారు. భక్తులు స్వామివారిని దర్శించుకోవడం కొరకు క్యూ లైన్ లో భక్తులను పంపించాలని ఎటువంటి దొంగతనాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలను తీసుకుంటూ నిఘా ఏర్పాటు చేయాలనిపేర్కొన్నారు.

భక్తులతో పోలీసు సిబ్బంది మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం రోడ్డుకు ప్రక్కగా ఉండటం వలన ట్రాఫిక్ వలన భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఇటు ముదినేపల్లి వైపు రోడ్డు బందర్ రోడ్డు, కోరుకొల్లు వైపు వెళ్లే రోడ్డు లలో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తున్నట్లు, సింగరాజుపాలెం లో పోలీస్ కంట్రోల్ రూమును ప్రత్యేకముగా ఏర్పాటు చేసినట్లు భక్తులు వాహనాలను గుడికి వెనుక భాగంలో గల ఖాళీ స్థలంలో పార్కింగ్ చేయాలని, రోడ్డుపై వాహనాలు నిలిపి ప్రజలకు ఇబ్బంది




కలిగించకూడదని తెలిపారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి నేపథ్యంలో కోరుకొల్లు, పెదలంక గ్రామాలలో ఎటువంటి ఇబ్బందులు భక్తులకు కలగకుండా బందోబస్తు ఏర్పాటు చేసినట్లుగా కైకలూరు రూరల్ ఇన్స్పెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదినేపల్లి ఎస్సై వీరభద్ర రావు, మండవల్లి ఎస్ఐ రామచంద్ర రావు, కైకలూరు రూరల్ ఎస్సై రాంబాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చేపల చెరువుల బాకీ సొమ్ము కోసం కోమటిలంక గ్రామస్తులు పట్టు

**– మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఇంటి వద్ద ఉద్రిక్తత**



**పెదవేగి,మేజర్ న్యూస్:** పెదవేగి మండలం కొండలరావుపాలెంలో శుక్రవారం ఉదయంనుంచి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కొండలరావు పాలెంలోని దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఇంటికి కోమటిలంక, శ్రీపర్రు గ్రామస్తులు వస్తున్నారనే సమాచారంతో జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్ ఆదేశాలతో నూజివీడు డీఎస్పీ కేవీవీఎస్వీప్రసాద్ ఆధ్వర్యంలో పెదవేగి సీఐ కె.వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో నలుగురు ఎస్ఐలు, 45మంది పోలీస్ సిబ్బందితో శుక్రవారం ఉదయం చేరుకుని ఎటువంటి ఘర్షణలు జరుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. కోమటిలంక, శ్రీపర్రు గ్రామాలకు చెందిన సుమారు 50మంది కొండలరావుపాలెం లోని మాజీఎమ్మెల్యే కొఠారు–అబ్బయ్యచౌదరి ఇంటికి చేరుకున్నారు. అయితే మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరిగానీ, ఆయన తండ్రి కొఠారు రామచంద్రరావు ఇద్దరూ లేకపోవడంతో వారంతా సాయంత్రం 4గంటలవరకు ఉండి, నిరాశగా వెనుతిరిగారు. కోమటిలంక, శ్రీపర్రు గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

దెందులూరు నియోజకవర్గం పరిధిలోని ఏలూరు రూరల్ మండలం పరిధిలోని ఆ రెండు గ్రామాలకు సంబంధించి చేపల చెరువుల సొమ్మును అప్పటి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అధికార దర్పంతో గ్రామస్తులకు ఇవ్వకుండా తన దగ్గరే పెట్టుకున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఎన్నిసార్లు అడిగినా దాటవేత ధోరణితో వ్యవహరిస్తున్నారని, ఇప్పుడు తండ్రి, కొడుకులిద్దరిలో కొడుకేమో లండన్లో ఉంటే తండ్రేమో హైదరాబాద్‌కు 'మకాం మార్చి సొమ్ము ఇవ్వకుండా మమ్మల్ని ఏమార్చాలని చూస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చేపల చెరువులకు సంబంధించిన సొమ్ము మొత్తం రూ.6కోట్లని వారు చెప్తున్నారు. మాకు రావల్సిన సొమ్ము ఇచ్చేవరకు వదిలేది లేదని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

# మెగా పేరెంట్స్ - టీచర్స్ కార్యక్రమానికి గురుకుల విద్యార్థినిల ఆహ్వానం




**ఏలూరు,మేజర్ న్యూస్ :** మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమం సందర్భంగా వట్లూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో ఈనెల 7వ తేదీ శనివారం ఉదయం నుంచి నిర్వహించే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వారిని సంబంధిత పాఠశాల విద్యార్థినిలు, పాఠశాల సిబ్బంది సాదరంగా ఆహ్వానించారు. ఏలూరు కలెక్టరేట్లో శుక్రవారం జిల్లా కలెక్టర్ వారిని కలిసి వారికి ఆహ్వాన పత్రాన్ని అందజేసి మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమానికి రావలసిందిగా కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి. మేరీ ఝాన్సీ రాణి, పెదపాడు ఎంఈఓ. డివి .రమణ, ఉపాధ్యాయురాలు, బి. చైతన్య, విద్యార్థిని బి.సంధ్యన తదితరులున్నారు.

# అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని అందించిన డా.బి.ఆర్ అంబేద్కర్





**టి.నర్సాపురం,మేజర్ న్యూస్ :** భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా బొర్రంపాలెంలోని ప్రధాన సెంటర్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల మాలలతో మహనీయునికి నివాళులర్పించారు.

ఆ మహనీయుడు భారతదేశానికి చేసినటువంటి సేవను రాసినటువంటి రాజ్యాంగాన్ని ఆయన కీర్తిని కార్యక్రమంలో కొనియాడారు.

అదేవిధంగా జడ్పీ హైస్కూల్లో ఎంపీపీ స్కూల్లో టీచర్స్ అందరితో కలిపి మహనీయునికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల అన్నింటికన్నా అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని అంబేద్కర్ అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు గణపతి శ్రీను మాణిక్యాలరావు విజయ్ మునీశ్వరరావు గాంధీ తదితరులు పాల్గొన్నారు

# సైనికులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

**– సైనిక సంక్షేమ ఫ్లాగ్ ఫండ్‌కు ప్రజలు విరాళాలు అందించండి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన సైనికులను స్మరించుకునేందుకు ఏటా ఈ నెల 7వ తేదీన దేశవ్యాప్తంగా సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని(ఫ్లాగ్ డే) జరుపుకొంటున్నామని కలెక్టర్ కె.వెట్రిసెల్వి చెప్పారు. ఈ సందర్భముగా సైనిక దళాలలో పని చేయుచున్న సైనికులకు,యుద్ధ వితంతువులకు, మాజీ సైనికులకు మరియు మాజీ సైనిక వితంతువులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి శుభాకాంక్షలు తెలియజేసారు. దేశ కోసం ప్రాణత్యాగాలకు వెరవని సైనికుల సేవలు ఎంతో అమూల్యమైనవని అన్నారు.ప్రజలు, విద్యార్థులు, తదితరులు తమ విరాళములు " జిల్లా సైనిక సంక్షేమాధికారి, ఏలూరు" పేరున చెక్కు ద్వారా గానీ ఆన్ లైన్ ద్వారా గానీ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఏలూరు, ఎకౌంటు నెం.620684 71992, ×ఖీఉ జశీవ: ూఙ×వీ0012722 కు పంపవలసిందిగా కలెక్టర్ కోరారు.

# కరెన్సీ నోట్లపై అంబేడ్కర్ ఫొటో ముద్రించాలి

– ఎస్సీఎస్టీ కుల సంఘాల జేఏసీ నేతల డిమాండ్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఏలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గల బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహంవద్ద ఎస్సీ ఎస్టీ కుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. మొదటగా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విచ్చేసిన నాయకులంతా మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత విశేషాలను తెలియజేస్తూ అంబేద్కర్ కన్న కలలు నిజం చేయాలంటే బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలంతా ఐక్యంగా రాజ్యాధికారం సాధించిన నాడే ఆయనకు నిజమైన ఘన నివాళులు అర్పించిన వాళ్ళం అవుతామని పేర్కొన్నారు. 6వ తరగతి నుండి పీజీ చదువుకునే వరకు అన్ని పాఠ్య పుస్తకాలలో అంబేద్కర్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని భారత రాజ్యాంగాన్ని కూడా పాఠ్యాంశంగా చేర్చాలని భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటోని ముద్రించాలని ప్రభుత్వాన్ని కోరారు ఇటీవల తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో ప్రొఫెసర్ చెంగయ్య పై మతోన్మాదులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మాల కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు,మాజీ డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్, పల్లెం ప్రసాదు, ప్రొఫెసర్ ఎన్ఎడి పాల్,డాక్టర్ మెండెం సంతోష్ కుమార్,నేతల రమేష్ బాబు, దాసరి నాగేంద్ర కుమార్ ,పాము సామ్యూల్,అబ్బూరి అనీల్,దాసరి శ్యామ్ ,ఎరికిపాటి విజయ్ ,కాపుదాసి రవికుమార్ ,మెండెం ఆనంద్,దాసి వెంకటేశ్వర్లు ,గొల్లా కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం ఏకగ్రీవ ఎన్నిక



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండల పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం ఉదయం మండలంలోని పంచాయతీ కార్య దర్శులు అందరూ సమావేశమై పంచాయితీ విస్తరణ అధికారి ఏవి సుబ్బారావు సమక్షంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యద ర్శుల సంఘం మండల శాఖ ఎన్నికను నిర్వహించారు. మండల కార్యదర్శుల సంఘ అధ్యక్షులుగా జి టివి శ్రీనివాస్, ఉపాధ్యక్ష లుగా షేక్ షబీర్, ప్రధాన కార్యదర్శి డి బాలామణి, కోశాధికారి ఎన్ హరికృష్ణను ఏకగ్రీవముగా ఎన్నుకున్నట్లు ఏవి సుబ్బారా యన్ తెలిపారు. ఈ క్రమంలో వి ఫణి రాజ్ కుమారి, ఆర్ సప్త గిరి, పి సాయి చందు, కే ఏ రమేష్, సంఘ సభ్యులుగా ఉన్నారు.

# డాక్టర్. బీఆర్.అంబేడ్కర్ స్ఫూర్తి అందరికి ఆదర్శం : డిఆన్ఆర్





కైకలూరు,మేజర్ న్యూస్, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ స్ఫూర్తిని ప్రతీ ఒక్కరూ అలవర్చుకోవాలని వైఎస్సార్‌సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. ఏలూరు రోడ్ పార్టీ కార్యాలయం వద్ద అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర ఎంతో గొప్పదన్నారు. ఆయన స్ఫూర్తిని దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి అమలు పర్చారన్నారు. అనంతరం దళితుల సంక్షేమానికి ఆయన కుమారుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విశేష కృషి చేశారన్నారు. వైఎస్ జగన్ నవరత్నాలతో పాటు మరో 23 రత్నాల పథకాలను సచివాలయాల్లో అమలు చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రశ్నిస్తే కేసులు పెడుతోన్నారన్నారు.

అంబేద్కర్ జీవించి ఉంటే ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పావరన్నారు. రాష్ట్రంలో ప్రజలు పడుతోన్నా ఇబ్బందులను చూసి ప్రజల పక్షాన వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జనవరి చివరి వారం నుంచి ప్రజల మధ్యకు వస్తున్నారని బియ్యం మద్దతు ధర,కరెంటు చార్జీల పెంపు వంటి అంశాలపై దశలవారి ఆందోళనలు ఉంటాయన్నారు. జనవరి 13న రైతు సమస్యలపై ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రైతులందరితో కలసి వినతిపత్రం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ నాయకులు బలే నాగరాజు, సాదు కొండయ్య,పట్టపు బాలమ్మ, మండల కో ఆప్షన్ సభ్యులు సోమల శ్యాంసుందర్,ఉచ్చుల చిన్ని రాజు, షేక్ రఫీ, పంజా రామారావు,తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశానికి బలమైన రాజ్యాంగాన్ని అందించిన డా.అంబేద్కర్



ఏలూరు,మేజర్ న్యూస్ : భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళు లు అర్పించిన ఎపిఎస్ఆర్‌టిసి విజయవాడ జోనల్ చైర్మన్ ,ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ రెడ్డి అప్పలనాయుడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పాత బస్టాండ్ దగ్గర అంబేద్కర్ విగ్రహాని కి పూల మాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు మార్గదర్శమే కాకుండా భారతదేశంలో ప్రపంచంలోనే గొప్ప బలమైన రాజ్యాంగ విధమైన పాల నలను ప్రవేశపెట్టిన వ్యక్తి అని, ఇప్పుడు జరుగు తున్న పార్లమెంట్,అసెంబ్లీ వ్యవస్థలను ఆయన నిర్మించిన ప్రభుత్వ వ్యవస్థల ఎలా నడపాలో నిర్మించిన మహోన్నత వ్యక్తికి నివాళులు అర్పించడం మన బాధ్యతని అన్నారు.

# అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పేదలకు అన్నదానం



కైకలూరు,మేజర్ న్యూస్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాలు మేరకు డొక్కా సీతమ్మ స్ఫూర్తితో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్, శు క్రవారం అన్నదాతగా తేరా రమేష్ దళిత టిడిపి, నాయకులు ఎస్‌సి సెల్ డా.బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారిచే ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారి సహాయంతో సుమారు 400 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గం జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబీ) తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి పూల రామచంద్ర రావు ( రాజి) మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాలు మేరకు దాతల సహాయంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ 171 రోజుకు చేరుకోవడం చాల ఆనందంగా ఉందని దాతలు మరొక్కసారి అభినందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అన్నా క్యాంటీన్‌ను అధికారంగా ఉన్న ప్రారంభించేంతవరకు ఇలాగే కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి తులసి పూర్ణచంద్రరావు (పూర్ణ) పుప్పాల సూర్య ప్రకాష్, బొక్క వెంకట రావు ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలి



**కలిదిండి , మేజర్ న్యూస్,** అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకువెళ్లాలని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి తదనాంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ నిరుపేద కుటుంబంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి అంటరానితనం కుల వివక్షకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి భారత స్వాతంత్రానంతరం రాజ్యాంగ ముసాయిదా కమిటీకి చైర్మన్ వ్యవహరించారని అన్నారు. దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుబడిన మహా నేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అంద్రాజు దుర్గారావు,తిరుమల శెట్టి వెంకటేశ్వరరావు, మందపాటి పెంటయ్య, కొల్లాటి మార్రాజు, తిరుమల శెట్టి మణి బాబు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సామూహిక అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక 42వ డివిజన్ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ఆలయ అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల దీక్ష పూర్తయి సామూహిక ఇరుముడి మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత 40 రోజులుగా పాటు త్రిపర్ణ రమణ రమణ వారి కుటుంబ సభ్యులు స్థానికుల సహకారంతో స్వాములు అందరికీ భవానీలకు ఉదయం అల్పాహారం(వడ్డె ) ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని అభినందించారు.

స్వాములందరూ ప్రయాణాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని,గురుస్వాముల మాట ఆలకించి వాళ్లు తెలిపిన సూచనలు, సలహాలను తప్పకుండా పాటించాలని సూచించారు. శుక్రవారం ఉదయం ఇరుముడి కార్యక్రమం అయిన అనంతరం స్వాములందరూ పాత నీళ్ల ట్యాంకు ఆవరణలో బిక్ష చేసి అనంతరం శబరిమల యాత్రను ప్రారంభించారు. ఆలయ అర్చకులు ప్రకాషాచార్యులు ఆలయానికి విచ్చేసిన భక్తులచే వారి గోత్రనామాలతో విశేష పూజలు నిర్వహించి. తీర్థ,ప్రసాదాలను అందించారు. ఈ నేపథ్యంలో అధిక సంఖ్యలో భక్తులు అయ్యప్ప స్వామి నామస్మరణతో,సంకీర్తనలతో ఆలయ ప్రాంగణమంతా మారు మ్రోగింది. ఈ కార్యక్రమంలో త్రిపర్ణ రమణ,జంపా సూర్యనారాయణ,శంకర్,42వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ త్రిపర్ణ రాజా దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల ముద్దు బిడ్డ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్





**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** దళిత జాతి ముద్దుబిడ్డ సమ సమాజ స్థాపకుడు రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు జీలుగుమిల్లి అంబేద్కర్ యుత్ సభ్యులు ఘన నివాళులర్పించారు. శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా జీలుగుమిల్లిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే వంక వారి గూడెం వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ఉపాధ్యాయులు వేదుల జనార్దన్ రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు విద్యార్థులు నివాళులర్పించారు వారు చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దళిత జాతి ఆణిముత్యాన్ని కోల్పోయిన రోజు ఎంతో బాధాకరమన్నారు. ఆయన బ్రతికి ఉండి ఉంటే అట్టడుగు జాతులన్నీ ఎంతో అభివృద్ధి చెందేవని పేర్కొన్నారు. వారి ఆశయాల సాధనకు నిరంతరం కృషి చేస్తామని వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ నాయకుడు తలారి సతీష్, సభ్యులు విప్పర్తి దుర్గాప్రసాద్, బొంతు రవితేజ, బొంతు రామకృష్ణ, గుడెల్లి రామకృష్ణ, సిరి శెట్టి రాఘవులు, బొంతు రాంబాబు, చేబత్తిన అరుణ్ కుమార్, ఈటా రామకృష్ణ, పాలూరి సురేష్, పోతురాజు వెంకటేశ్వరరావు, పోలికొండ నరసింహారావు, బీరా రవి, దారా మనోజ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## నాగన్న గూడెంలో నిత్య సహాయ మాత ఆర్.సి.యం చేర్చి ప్రారంభం



పెదవేగి,మేజర్ న్యూస్ : ప్రభువైన యేసుక్రీస్తు మార్గంలో పయనించు ప్రతి వ్యక్తికి ఆయన దీవెనలు మెండుగా ఉంటాయని ఏలూరు పీఠాధిపతులు మోస్ట్ రెవరెండ్ పొలిమేర జయరావు సూచించారు. శుక్రవారం పెదవేగి మండలం నాగన్న గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన నిత్య సహాయ మాత ఆర్.సి.యం చర్చి ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన దివ్య బలి పూజలో ఆయన వాక్యోపదేశం చేస్తూ ప్రతి ఒక్కరూ ఉదయం లేచిన దగ్గర నుండి ప్రతి పనిలో ఏసుక్రీస్తు నామాన్ని తలుచుకుంటూ ఉన్నట్లయితే వారిని ఆ దేవాది దేవుడు మెండుగా ఆశీర్వదించడం జరుగుతుందని, ప్రతి కుటుంబం నిత్యం ఏసుక్రీస్తు నామాన్ని జపిస్తూ ఉన్నట్లయితే వారు ఆశీర్వదింపబడతారని ఈ సందర్భంగా బిషప్ పొలిమేర జయరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువులు ఫాదర్ జేవియర్, ఫాదర్లు మోజెస్, బాల,దివాకర్,చార్లెస్ అక్కిరెడ్డిగూడెం, నాగన్న గూడెం సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

## ప్రతి పాఠశాలలో పేరెంట్, టీచర్ కమిటీ సమావేశానికి సర్వ సిద్ధం




పెదవేగి,మేజర్ న్యూస్ : ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని పెదవేగి ఎంఈఓ వి అరుణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో రేపు అనగా ఏడవ తేదీ శనివారం మండల వ్యాప్తంగా ఉన్న 75 ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే పేరెంట్ ,టీచర్ కమిటీ సమావేశానికి సంబంధించి ఎమ్మార్వో ఎస్‌డి భ్రమరాంబ, ఎంపీడీవో పి శ్రీనివాస్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ అరుణ్ కుమార్ మాట్లాడుతూ పండుగ వాతావరణంలో జరిగే పేరెంట్, టీచర్ కమిటీ సమావేశం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని, ముఖ్యంగా పిల్లల అభివృద్ధికి ఎటువంటి చర్యలు చేపట్టాలి, అలాగే పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## భారత దేశ తొలి న్యాయశాఖ మంత్రి

### డా.అంబేద్కర్ : ఎమ్మెల్యే డా.కామినేని



**కైకలూరు,మేజర్ న్యూస్,** కైకలూరు మండలం గోపవరం గ్రామంలో భారత దేశ తొలి న్యాయశాఖ మంత్రి రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాలకి పాటుపడిన మహానేత భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించిన శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్,మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవిత కాలం కృషి చేసిన మహా పురుషుడు అంబేద్కర్ అప్పటి దేశంలో సమానత్వాలు రూపుమాపేందుకు కృషి చేసిన స్వతంత్ర సమరయోధుడు అని రాజ్యాంగ రూపశిల్పి భారత రాజ్యాంగ పితామహుడు అంబేద్కర్ అని కొనియాడారు.ఆధునిక భారతదేశంలో ప్రపంచం గర్వించదగ్గ స్థాయిలో భారత రాజ్యాంగం నిర్మించి అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలకు అందే విధంగా పనిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



నరసాపురం,మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక న్యాయ వాదుల సంఘం హాలులో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు చేగొండి శ్రీరంగ మోహన బాలాజీ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత దేశానికి చేసిన సేవలను కొనియాడారు.భారత రాజ్యాంగ రచనలో ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు కొత్తపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి రంపా పుల్లాజీ, కార్యదర్శి కురెళ్ళ సోమశేఖర్, కోశాధికారి పూరిళ్ళ శ్రీనివాస్, గ్రంథాలయ కార్యదర్శి నారిన శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు పోలిశెట్టి శ్రీరఘురామారావు, పోలిశెట్టి సూరిబాబు, విన్నా సూర్య ప్రకాష్,అందే రాజా, దేవ రంజిత్ కుమార్, జిళ్ళెళ్ళ సైమన్ విజయకుమార్, నల్లమిల్లి జోసెఫ్, నిడుమోలు జ్ఞానానంద్,నెక్కంటి క్రాంతి కుమార్, వైదాని నాగేశ్వరరావు, గోడి సత్యనారాయణ,టి.కరుణానిధి, మిరియాల కొండలరావు,దొంగ సుభాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## 20 మంది హెచ్‌డిఎఫ్ బ్యాంకు ఉద్యోగుల రక్తదానం



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక ఆర్ఆర్ పేటలోని హెచ్ డి ఎఫ్ బ్యాంకు లోని రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 20 మంది బ్యాంకు ఉద్యోగులు రక్తదానం చేశారని జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ బివి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా దంత వైద్యులు డాక్టర్ వంశీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ గతంలో కంటే ప్రజల్లో రక్తదానం పై అవగాహన పెరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరప్రసాదరావు, పశ్చిమగోదావరి జిల్లా హెచ్డిఎఫ్సి క్లస్టర్ హెడ్ కళ్యాణ్ సిరీస్,బ్రాంచ్ మేనేజర్ అయినాల సత్య,పి ఆర్ ఓ కే వి రమణ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు





**ద్వారకా తిరుమల మేజర్ న్యూస్:** చిన్న వెంకన్న స్వామివారి దత్తత దేవాలయమైన శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.ఈ కార్యక్రమంలో భాగంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం వద్ద శుక్రవారం ఉదయం స్వామివారికి నిత్యబిషేకము, అమ్మవారికి కుంకుమార్చన, బలిహరణ, కార్యక్రమాలను ఆలయ అర్చకులు రాము నిర్వహించారు. వేకువజాము నుండే భక్తులు పాల్గొని పూజలు నిర్వహించుకుని స్వామివారికి అభిషేకాలు చేసుకున్నారు. సాయంత్రం 6:30 గంటలకు ప్రత్యేక పలకపై స్వామి అమ్మవారి ఉంచి మేళతాళాలు మంగళ వాయిద్యాలు నడుమ వైభవముగా గ్రామోత్సవం నిర్వహించారు.భక్తులు స్వామి వారికి టెంకాయలు సమర్పించి హారతులు అందుకున్నారు.

## 'మా మధ్య శాఖ పరమైన విభేదాలు లేవు' : వీఆర్వో,వీఆర్ఏల స్పష్టీకరణ





ముదినేపల్లి ,మేజర్ న్యూస్ : మా మధ్య శాఖాపరమైన విభేదాలు లేవని వీఆర్వో , వీఆర్ఏల సంఘం స్పష్టీకరించింది. ఇటీవల వీఆర్వో, వీఆర్ఏల మధ్య విభేదాలు రచ్చకెక్కిన సంగతి విధితమే. దీనిపై స్థానిక రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దారు జేఎస్ సుభాని అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్వోల సంఘం అధ్యక్షుడు కిషోర్ మాట్లాడుతూ తాము వీఆర్ఏలపై శాఖాపరమై ఒత్తిళ్ళకు గురి చేయలేదన్నారు. మా విధులను సక్రమంగానే నిర్వహిస్తున్నామన్నారు. వీఆర్ఏలు మాట్లాడుతూ మాపై ఎలాంటి ఒత్తిళ్ళు ఉన్న తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్తామని తేల్చి చెప్పారు. రచ్చకెక్కిన వివాదం పరిష్కరించేందుకు తహసిల్దార్ పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ఐ రాజశేఖర్ , వీఆర్వోలు , వీఆర్ఏలు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా రైతుల నుండి ధాన్యం కొనుగోలుకు ఏలూరు జిల్లా రైస్ మిల్లర్లు స్పందించాలి





**- జిల్లా కలెక్టర్ ,జాయింట్ కలెక్టర్**

**ఏలూరు,మేజర్ న్యూస్:** కృష్ణాజిల్లా రైతుల నుండి ధాన్యం కొనుగోలు పై జిల్లా రైస్ మిల్లర్లతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అత్యవసర సమావేశం నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం జిల్లా రైస్ మిల్లర్స్ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.దాత్రిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ వాతావరణంలో ప్రతికూల మార్పుల కారణంగా కృష్ణాజిల్లాలో ఒక్కసారిగా పంట కోతలతో పెద్ద మొత్తంలో దాన్యం పోగు పడిన కారణంగా ముఖ్యమంత్రి సూచన మేరకు కృష్ణా జిల్లా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్స్ సహృదయంతో అర్థం చేసుకుని కృష్ణాజిల్లా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలోని రైస్ మిల్లుల నుండి రోజుకు 50 వాహనాలను, గోనె సంచులను, హమాలీలను కృష్ణా జిల్లాకు పంపించి సుమారు 1000 మెట్రిక్ టన్నులు కృష్ణాజిల్లా రైతుల నుండి ధాన్యం సేకరించేందుకు రైస్ మిల్లర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు. జిల్లా జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో 23,761 మంది రైతుల నుండి ఇంతవరకు1,81,418 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. వీటి నిమిత్తం రూ.369 కోట్లు రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వం తెలిపిన విధంగా 48 గంటల్లోపుగానే ధాన్యం అమ్మిన రైతుల బ్యాంకుల ఖాతాల్లో నగదు జమ అవుతుందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో 08812-230448,7702003584 ,టోల్ ఫ్రీ నెంబర్ 18004256453 నెంబర్లతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వి.శ్రీలక్ష్మి, డిఎస్ఓ ఆర్ఎస్ఎస్ రాజు ,ఉపరవాణా కమిషనర్ ఎస్ కె కరిమ్ ,జిల్లాలోని పలువురు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## 24,408 మంది భారతీయులు, విదేశీయులను సురక్షితంగా తరలించాం

**- విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వెల్లడి**



**దిల్లీ/ ఏలూరు, సూర్య బ్యూరో :** గడిచిన ఐదేళ్లలో ఆఫ్ఘనిస్తాన్, ఉక్రెయిన్, సూడాన్, ఇజ్రాయెల్, హైతీలలో యుద్ధాల వల్ల చిక్కుకుపోయిన 24,017 మంది భారతీయులు, 391 మంది విదేశీ పౌరుల ను మొత్తం 24,408 మందిని సురక్షితంగా తరలించినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లోక్ సభలో ప్రకటించారు. గత ఐదేళ్లలో వివిధ అంతర్జాతీయ యుద్ధ ప్రాంతాలలో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా తరలించడానికి దౌత్యపరంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలపై పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుక్రవారం లోక్ సభలో అడిగిన ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.

ఆపరేషన్ గంగా కార్యక్రమంలో భాగంగా ఉక్రెయిన్ నుంచి 682 మందిని, ఆపరేషన్ కావేరీలో భాగంగా సుడాన్ నుంచి106 మందిని, ఆపరేషన్ అజయ్‌లో భాగంగా ఇజ్రాయిల్ నుంచి 45 మందిని ఏపీకి చెందిన మొత్తం 833 మందిని సురక్షితంగా స్వదేశానికి తరలించినట్లు మంత్రి బదులిచ్చారు. యుద్ధ ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని తరలించడానికి 2021 నుంచి ఇప్పటి వరకు రూ.181.46 కోట్లు ఖర్చు చేశామని అన్నారు.

## పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కృషి : జిల్లా ఎస్పి



**ఏలూరు,మేజర్ న్యూస్:** పోలీసు సిబ్బంది శాఖాపరమైన సమస్యలపై పోలీస్ సిబ్బంది సంక్షేమ దివాస్‌ను ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు జిల్లాలో ఉన్న వివిధ పోలీస్ స్టేషన్ లు ,విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, ఏ.అర్ సిబ్బంది హెూమ్ గార్డ్స్ వారి సమస్యలు గురించి ఎస్పీకి తెలియ చేశారు. జిల్లా ఎస్పీ సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలిసికొని వాటిపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులకు ఎస్పీ ఆదేశించారు.

# మహనీయులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్







**- కొత్తపల్లి ,నాయకర్,ముదునూరి నివాళులు**

**నరసాపురం,మేజర్ న్యూస్:** రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నరసాపురం పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో వర్ధంతి సభలు శుక్రవారం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకుపూల మాలలు వేసినివాళులర్పించారు.పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ మహోన్నతమైన రాజ్యాంగాన్ని బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి అందించారని అన్నారు. రాజ్యాంగ రచన చేసే ముందు ఆరు దేశాలలో జరిగిన వివిధ పోరాటాలను, అక్కడ ఆర్థిక సాంఘికరాజకీయ,సాంస్కృతిక పరిస్థితులను అధ్యయనం చేసి భారతదేశానికి మహోన్నతమైన విలువలతో కూడిన రాజ్యాంగాన్ని అందించారన్నారు. శాఖ గ్రంథాలయంలో, వై ఎన్ కళాశాలలో, జనసేన పార్టీ కార్యాలయంలో, తాసిల్దార్ కార్యాలయంలో ఇలా అనేక చోట్ల అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.స్థానిక వైసిపి కార్యాలయంలోజరిగిన వర్ధంతి సభలో వైసీపీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు, ఎంపీపీమైలబత్తుల సోనీ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మాలల ఐక్యవేదిక నాయకులు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ పాల్గొన్నారు.

## వృత్తిరీత్యా కతోలిక న్యాయవాదులు మరింత అవగాహన పెంచుకోవాలి

**- దేశం నలుమూలల నుండి హాజరు**
**- బిషప్ చే జాతీయ సదస్సు ప్రారంభం**





**పెదవేగి,మేజర్ న్యూస్:** వృత్తి రీత్యా కతోలిక న్యాయవాదులయిన గురువులు, కన్యాస్త్రీలు మరింత అవగాహన పెంపొందించుకోవాలని ఆర్ సి ఎం ఏలూరు పీఠాధిపతి, విశాఖ అగ్ర పాలనాధికారి పొలిమేర జయరావు అన్నారు. శుక్రవారం పెదవేగి మండలం సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజీలో కతోలిక న్యాయవాదుల జాతీయ సదస్సు ను ఆయన ప్రార్థనతో ప్రారంభించారు. ఈ సదస్సులో విజయవాడ పీఠాధిపతి తెలగతోటి రాజారావు పాల్గొని దేవుని అనుగ్రహంతో సదస్సు విజయవంతంగా జరగాలని కోరి ప్రార్థించారు. ఈ జాతియ సదస్సు రెండు రోజులు పాటు జరుగుతుందని పిఆర్వో ఫాదర్ టి.ఇమ్మానియేల్ నిర్వహణ బృంద సభ్యులు ఫాదర్ బాల,ఫాదర్ జి మోజెస్, ఫాదర్ ఇంజమాల పాల్,ఫాదర్ పి జాకబ్,ఫాదర్ బాబు జార్జ్ తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాలపై పోలీసుల దాడి :16 మంది అరెస్టు



**నరసాపురంరూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని పాత నవరసాపురంలో కోడి పందాలు శిబిరంపై శుక్రవారంపోలీసులు దాడి చేశారు. ఈ మేరకు సీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. నరసాపురం,పాలకొల్లు రూరల్ సీఐలు జి.దుర్గా ప్రసాద్,జి.శ్రీనివాస్ ఎలమంచిలి ఎస్ఐ గురవయ్య మాట్లాడుతూ సమాచారం మేరకు దాడి చేయగా 16 మంది ని అరెస్టు చేసినట్లు తెలిపారు.వారి వద్ద నుండి రూ 3.31 లక్షలు నగదు, 23 కోళ్లు, 9 కత్తులు ,24 బైకులు,ఒక కారు స్వాధీనం చేసుకున్నట్లు నర్సాపురం రూరల్ సీఐ దుర్గాప్రసాద్ పాలకొల్లు రూరల్ సీఐ జి శ్రీనివాస్ మొగల్తూరు ఎస్సై గురవయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడిపందాలు పేకాట గుండాట వైపు మొగ్గు చూపొద్దని అలాంటి కార్యకలాపాలకు పాలు పడితే వారి మీద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దీంతో వారి భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినముగా వ్యవహరిస్తామని తెలిపారు. ఎక్కడైనా కోడిపందాలు, పేకాటలు నిర్వహిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఆ వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## అసమానతలు లేని సమాజం కోసం పరితపించిన మహానేత అంబేద్కర్

**- ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.**



**ఏలూరు,మేజర్ న్యూస్:** అసమానతలులేని సమాజం కోసం అను నిత్యం పరితపించిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎం పీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటనలో కొనియాడారు. ఏలూ రు శాంతినగర్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో భారత రాజ్యా ంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యాలయం సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగానికి ప్రాణం పోసిన మహామేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ఎస్సీ కార్పొరేషన్ ఫైనాన్స్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అంబేద్కర్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా సమర్థవంతమైన పాలన చేస్తున్నట్లు ఆంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, ఏలూరు నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు పెద్దడా వెంకటరమణ, టిడిపి ఐదో డివిజన్ ఇంచార్జ్ దొడ్డిగర్ల సుభా మల్లిక్ మరియు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.